18వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,8 నవంబర్ 2024



## ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకానికి అర్హులు



**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా పౌరసరఫరాల అధికారులతో కలిసి దీపం-2 పథకంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉచిత గ్యాస్ సిలిండర్‌ను బుక్ చేసుకునే ముందు యాక్టివ్ ఎల్పీజి కనెక్షన్, రైస్ కార్డ్ రెండింటికీ లింక్ చేయబడిన గ్యాస్ లబ్ధిదారులందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులన్నారు. లబ్ధిదారులు ఆధార్ కు అనుసంధానం చేయబడిన ఫోన్ నెంబర్ కు సందేశం వస్తుందన్నారు. ఫోన్ నెంబర్ కు సందేశం రాకపోయిన లబ్ధిదారుల ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. ఎవరైనా వినియోగదారు వారి అర్హత గురించి తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలన్నారు. లేదా సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ లేదా పౌరసరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్‌లైన్ పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయచ్చొన్నారు. నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్న బియ్యం కార్డుదారులు, ప్రభుత్వ ఉద్యోగం, పన్ను చెల్లింపుదారులు, 10 కంటే ఎక్కువ ఏకరాల భూమి కలిగిన సగటున 6 నెలలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ బిల్లు నమోదు అయ్యే లబ్ధిదారుల 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అనర్హులని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎం.వి.ప్రసాద్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీపం పథకంపై అనుమానాలు ఉంటే 1967టోల్ ఫ్రీనెంబరుకు కాల్ చేయండి

**- జాయిట్ కలెక్టర్ నిషాంతి**

**అమలాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకంపై వినియోగదారులకు ఏవైనా అనుమానాలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకొనవచ్చునని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆమె పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తెల్ల రేషన్‌కార్డుతోపాటుగా ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగిన వినియోగదారులకు గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన ఈ పథకం సమర్ధవంతంగా కొనసాగేందుకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పొందడంలో వారికున్న సందేహాలను నివృత్తి చేయడానికి ప్రతి దశలో జిల్లా యంత్రాంగం గ్యాస్ ఏజెన్సీలు తగిన సహకారం అందించడంతోపాటు టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేసిందన్నారు. మొదటి సిలిండర్ను అక్టోబర్ 31 నుండి మార్చి 31లోపు ఎప్పుడైనా బుక్ చేసుకొనవచ్చునని ఆమె స్పష్టం చేశారు. ఆధార్, రేషన్ కార్డ్ ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందిస్తారని లేదా సచివాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రూపంలో దరఖాస్తు సమర్పిస్తే వారు కూడా ఈ-కేవైసీ చేస్తారని ఆమె స్పష్టం చేశారు. గ్యాస్ బుకింగ్ చేసిన సందర్భంలోనూ సిలిండర్ డెలివరీ సందర్భంలోనూ, సిలిండర్ సబ్సిడీ సొమ్ములు 48 గంటలు లోపు తిరిగి జమ అయ్యే సమయంలోను చరవాణికి సంక్షిప్త సమాచారం ఎస్ఎంఎస్ రూపంలో వస్తుందన్నారు. సిలిండర్ డెలివరీ సమయంలో గ్యాస్ డెలివరీ బాయ్‌కి ఓటీపీ నెంబర్ను వినియోగదారులు చెప్పాల్సి ఉంటుందన్నారు. 1967 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి తదుపరి గ్యాస్ కనెక్షన్ నెంబరు లేదా ఆధార్ నెంబరు తెలుపుతూ తాము దీపం-2 పథకానికి అర్హులమా, అనర్హులమా అన్న కోణంలో వినియోగదారులు తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకొనవచ్చునన్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వినియోగదారులకున్న సందేహాలను కూడా నివృత్తి చేస్తారని ఆమె స్పష్టంగా చేశారు.



ఒక కుటుంబంలో ఎన్ని గ్యాస్ కనెక్షన్లు ఉన్నా ఒక కనెక్షన్‌కు మాత్రమే ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ పథకం వర్తిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఎల్పిజి సిలిండర్ బుకింగ్ నిమిత్తం గతంలో మాదిరిగానే ఫోన్ ద్వారా బుక్ చేసుకుని వచ్చునని ఈ-కేవైసీ చేసుకోవడానికి గ్యాస్ డెలివరీ బాయ్ కూడా తగిన సహకారం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలకు వెళ్ళవలసిన అవసరం లేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

### నిలిచిపోయిన బ్రిడ్జి పనులను పరిశీలించిన కలెక్టర్



**అమలాపురం, మేజర్ న్యూస్ :** జిల్లావ్యాప్తంగా రహదారులను గుంతల రహితంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. దీనిలో భాగంగా గురువారం మండల పరిధిలోని జి.మూలపాలెం గ్రామంలో గతంలో మధ్యలో నిలిచిపోయిన బ్రిడ్జి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో బ్రిడ్జి స్థితిగతులపై నివేదికల ఆధారంగా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2008వ సంవత్సరంలో ఈ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి నిర్మాణ పనులు మధ్యలో నిలిచి పోవడం జరిగిందని మర ల ఈ బ్రిడ్జి నిర్మాణం కొనసాగిస్తూ పునరుద్ధరణకై ప్రభుత్వం రూ.76 కోట్లు మేర నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ యొక్క నిధులతో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ సూప రింటెండెంట్ ఇంజనీర్ బి.రాము, డివిజనల్ ఇంజనీర్ వర్మ, జూనియర్ ఇంజనీర్ ఆశ్రిత, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ జూనియర్ కళాశాలలో అక్రమబియ్యం నిల్వపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** నవంబర్ 24న రాజవొమ్మంగి ఏపీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో1.7 టన్నుల అక్రమ బియ్యం, 10 కేజీల చింతపండు నిల్వపై ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఏ విజయశాంతి జరిపిన విచారణలో ప్రిన్సిపాల్ సలోమినిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఐ టి డి ఏ పి ఓ సమగ్ర విచారణ జరపాలని రంపచోడవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జె జాన్ రాజును ఆదేశించగా గురువారం కళాశాలలో ఉదయం నుండి సాయంత్రం వరకు సమగ్ర విచారణ జరిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కులాంకుశం గా విచారణ జరిపారు.. ఈ మేరకు నివేదికను ప్రాజెక్టు అధికారికి అందజేయనున్నట్లు జాన్ రాజు స్థానిక విలేకరులకు తెలిపారు. ఈ విచారణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తోపాటు, డిప్యూటీ డైరెక్టర్ ఏ విజయశాంతి, ఏటి డబ్ల్యూ ఓ కే కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్ ఎస్. నాగేంద్ర కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

## గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి

**- ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం ఆదేశించారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు గ్రామంలో గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామ సచివాలయాన్ని, దారగడ్డ గిరిజన సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని, అదేవిధంగా మారేడుమిల్లి మండలం ఆకుమామిడికోట గ్రామంలోని జిపిఎస్ పాఠశాలను గురువారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం పరిశీలించడం జరిగింది. ముందుగా గుర్తేడు గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆరా తీశారు. విద్యార్థులకు విద్యతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి ఉంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు అర్ధమయ్యేరీతిలో పాఠాలు చెప్పాలని, అదేవిధంగా మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ప్రతీరోజు తాజాగా విద్యార్థులకు అందించాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేయాలని, అదేవిధంగా ప్రజలకు వైద్య సేవలు అందించే విధంగా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సంబంధిత అధికారులను ప్రాజెక్ట్ అధికారి ఆదేశించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సచివాలయాన్ని పరిశీలించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలకు వచ్చిన దరఖాస్తులు అప్లోడ్ చేయాలన్నారు. సచివాలయానికి సంబంధించిన సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అదేవిధంగా దారగడ్డ గిరిజన సంక్షేమశాఖ బాలికల వసతి గృహాన్ని పివో పరిశీలించడం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మెనూ అమలు చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని సూచించారు. విద్యార్థులకు ఎవరికైనా అనారోగ్యంగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్య సేవలు అందించాలన్నారు. అదేవిధంగా మారేడుమిల్లి మండలం ఆకుమామిడికోట గ్రామంలోని జిపిఎస్ పాఠశాలను పివో పరిశీలించడం జరిగింది. ఈ పాఠశాలలో ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, అదేవిధంగా ఎంతమంది విద్యార్థులు ఉన్నది ఆరా తీశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మధ్యాహ్నం భోజనం పథకం పక్కాగా అమలు చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయుల పాఠాలు చెప్పాలని పివో ఆదేశించారు. ఐటీడీఏ పీవో వెంట గుర్తేడు పంచాయతీ సర్పంచ్ గొర్లె దుష్యంతుడు పాల్గొన్నారు.

### శ్రీప్రకాష్‌లో సివి రామన్ జయంతి



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్ :** పెద్దాపురం రామారావుపేటలో గల శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సివి రామన్ విగ్రహానికి ప్రొఫెసర్ సంతానం పుష్పమాల వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సివి రామన్ తన 12వ సం.లోనే మాట్రిక్యులేషన్‌లో ఫిజిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించడంతో పాటు, యూనివర్శిటిలో కూడా గోల్డ్ మెడల్ సాధించారని, చిన్నతనం నుండి పరిశోధనే ధ్యేయంగా గడిపిన సివి రామన్‌ను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీప్రకాష్ కోఆర్డినేటర్‌లు, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ తాసిల్దారుకు వినత పత్రం

**- అలానే స్థానిక వైద్యులకు వినతి పత్రం**






**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణ కు 104 సిబ్బంది వినతి పత్రం నందు చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 ఉద్యోగుల మూడు నెలల జీతాలు బకాయిలు వెంటనే చెల్లించాలని 104 వైద్య సేవలను నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని అలానే 104 ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక పరమైన అంశాలన్నీ ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకుని 104 ఉద్యోగులకు న్యాయం చేయాలని104 ఉద్యోగులు రాష్ట్రమంతా తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందజేయడంలో భాగంగానే రాజవోమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ కు వినతి పత్రాన్ని 104 యూనియన్ జిల్లా ఉప కార్యదర్శి ఎం శ్రీనివాస్,డ్రైవర్ కనకరాజు అందజేశారు. అలానే తను ఎదురుకుంటున్న సమస్యలు ఐటీడీఏ పిఓ దృష్టికి తీసుకు వెళ్లాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.అరబిందో యాజమాన్యం నుండి రావలసిన బకాయిలను కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని 104(సిబ్బంది ) ఉద్యోగులకు న్యాయం చేయాలని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సుష్మా, డాక్టర్ సరోజ్ ముఖర్జీ కి 104 సిబ్బంది బుధవారం వినతి పత్రం అందజేశారు. తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, కుటుంబాలను పోషించటం కోసం చాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుందనివారు వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలని 2020 తదుపరి విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో 104 సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ఉప కార్యదర్శి ఎం శ్రీనివాస్, డ్రైవర్ బి కనకరాజు పాల్గొన్నారు.

## జీతాలు లేక 104 ఉద్యోగులకు ఇక్కట్లు

**- కుటుంబపోషణ కష్టంగా మారిందంటూ ఆవేదన**
**- కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రాంతాల్లో అనారోగ్య సమస్యల పరిష్కారం కోసం,ఆరోగ్య సలహాలు ఇస్తూ వైద్య సేవలందించే 104 ఉద్యోగులు ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. తమకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుని,తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్ కోరుతూ నోడల్ ఆఫీసర్ డా.ఎమ్.సుమలతకు వినతిపత్రం అందజేశారు.104 ఉద్యోగులకు సరిగా వేతనాలు చెల్లించకపోవడంతో తమ కుటుంబాలను పోషించుకోవడం చాలా కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా నిర్వహిస్తే రూ.50 వేలు ఖర్చు సరిపోతుందని,ప్రజాధనం వృధా కాకుండా చూడాలని కోరారు.2020 తర్వాత విధుల్లో చేరిన డ్రైవర్స్ మరియు డీఈఓ లకు జీవో నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు.అరవిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పిఎఫ్ తిరిగి చెల్లించాలని కోరారు.74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చేయాలని డిమాండ్ చేసారు.డీఎస్సీ ద్వారా నియమితులైన సీనియర్ డ్రైవర్లకు కాంట్రాక్ట్ లోపెట్టాలన్నారు.ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని అలాగే 104 వాహనాలకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్ చేయించాలన్నారు. ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని 104 ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## ఈనెల 11వ తేదీ నుండి జాతీయ రహదారి విస్తరణ సర్వే



అమలాపురం, మేజర్ న్యూస్ : రావులపాలెం నుండి అమలాపురం వరకు జాతీయ రహదారి 216ఇ విస్తరణ పనులకు ఈ నెల 11 వ తేదీ నుండి సర్వే నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి సర్వే, రెవెన్యూ, ఆర్ & బి శాఖల సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రెవెన్యూ సర్వే రహదారులు భవనాలు శాఖ ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమలాపురం అంబాజీ పేట, కొత్తపేట, అయిన విల్లి, రావులపాలెం మండలాల మీదుగా ఈ జాతీయ రహదారి 216ఇ సుమారు 23 మీటర్ల వెడల్పుతో విస్తరించడానికి డిపిఆర్ రూపొందించడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. తొలుతగా విస్తరణకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ నిర్వహణకై ఈ నెల 11 నుండి వారం రోజులపాటు పూర్తిగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ మార్గం వెంబడి ఉన్న పైపులైన్లు, ట్రాన్స్కో ట్రాన్స్ఫార్మర్లు తదితర కట్టడాలను గుర్తించి వాటి మార్పుకు ఆయా శాఖల ద్వారా నివేదికలను ఆయా శాఖల హెచ్వోడీ లు తద్వారా జాతీయ రహదారుల శాఖకు సమర్పించాలన్నారు. జలవనరులశాఖ అధికారులు పంట కాలువ వెంబడి ఉన్న భూముల సర్వే నెంబర్లను విస్తీర్ణం తాలూకా వివరాలు కూడా జాతీయ రహదారుల అధికారులకు అందజేయాలన్నారు. జియో కోఆర్డినేట్స్‌తో సర్వేను నిర్వహించాలని సూచించారు. ఈ సర్వే ప్రక్రియలో రహదారి వెంబడి ప్రభుత్వ కట్టడాలు ఆస్తులు ఉన్న శాఖల అధికారులు సకాలంలో స్పందించి తమ శాఖల హెచ్వోడీ ల ద్వారా నివేదికలను జాతీయ రహదారుల విభాగానికి సమర్పించా లని ఆమె సూచించారు. జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు ఐదు మండలాల నుండి సర్వేయర్లను నియమించాలని జాతీయ రహదారుల అధికారులు తమ సాంకేతిక సిబ్బందిని ఈ సర్వే ప్రక్రియకు నియమించాలని ఆమె ఆదేశించారు. ఈ జాతీయ రహదారి వెంబడి 5.8 కిలోమీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. విస్తరణలో ఆక్రమణలు ఉంటే తొలగించాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో జాతీయ రహదారులు విభాగం కార్యనిర్వాహక ఇంజనీర్ ఇ.శ్రీనివాసులు, డివిజనల్ ఇంజనీర్ టి.నిక్కి క్రజ్, ఏఈ నెల్ల శ్రీను, ఆర్డీవోలు కే.మాధవి, పి.శ్రీఖర్, ఆర్ & బి ఎస్ఇ బి.రాము, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సి.హెచ్.ఎన్.వి.కృష్ణారెడ్డి, ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ రవికుమార్, జలవనరుల శాఖ డివిజనల్ ఇంజనీర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణ దేవాలయంలో బైబిల్ మిషన్ రెండవ రాకడ మహాసభలు

**- వేలాది సంఖ్యలో పాల్గొన్న విశ్వాసులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణం లో స్వస్థత శాలగా పేరుగాంచిన స్వర్ణ దేవాలయం నందు బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్, శ్రీమతి జ్యోతిపుష్ప, పాస్టర్ జి.జాన్‌మోజెస్‌దాస్‌ల ఆధ్వర్యంలో బుధవారం అత్యంత వైభవంగా రెండవ రాకడ మహాసభలు జరిగాయి. ఈ మహాసభలు మూడు రోజుల పాటు నిర్వహణలో భాగంగా అంతర్జాతీయ వర్తమానికులు పన్నీర్ సెల్వం విలియమ్స్ పాల్గొని యేసుక్రీస్తు జీవితానికి సంబంధించి 5 అంశాలు వివరించారు. యేసుక్రీస్తు జననం, మరణం, ఆయన పునరుత్థానం, ఆరోహణం, ఇంకా ఆయన తిరిగి రెండవసారి భూమిపై తిరిగిరావడం వంటి అంశాలపై విశ్వాసులకు సందేశాత్మకంగా వివరించారు. బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ రెవ.డా.జి.ఆర్. ఇమ్మానుయేల్ రాజ్ వారి దైవ సందేశం ఇచ్చారు. ఈ సభలో మధురమైన పాటలు, సంగీతాన్ని స్థానిక సంఘ సభ్యులు వినిపించారు. ఈ సభలో బైబిల్ మిషన్ నిర్వాహకులు శ్రీమతి జ్యోతి పుష్ప దైవ సందేశాన్ని అందజేశారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, అపో రెవ.డా.పి.సజీవ రావు, ఉపాధ్యక్షులు రెవ.డా.ఎ.దైవారావు, కార్యదర్శి రెవ.డా.వై.ఐ.డి.ఇమ్మానుయేల్, రెవ.పి.ఎ.ఎస్.ప్రేమరాజ్, సువార్త గాయకులు విన్సెంట్ జోయల్, తదితరులు వారి దైవ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి వేలాది సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొన్న వారందరికి ఉచిత భోజన వసతి స్వర్ణదేవాలయం ఏర్పాటు చేశారు.

### సిపిఎం మహాసభలు జయప్రదం చేయాలి




పెద్దాపురం, మేజర్ న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం కాకినాడ జిల్లా 24వ మహాసభలు పెద్దాపురం పట్టణంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పట్టణంలో గోడ రాతలు వ్రాశారు. సిఐటియు నాయకులు గూనురు రమణ, సిపిఎం కాకినాడ నగర నాయకులు పలివెల వీరబాబు సంయుక్తంగా గోడ రాతలు వ్రాసారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ 16వ తేదిన ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని, దీనికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ క్రాంతికుమార్, సిరపురపు శ్రీనివాస్, నెక్కల నరసింహమూర్తి, బంగార్రాజు, సురేష్, పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శుక్రవారం,
8 నవంబర్ 2024


# రెవెన్యూ ఆర్ఐగా కె.వి.రమణ



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఆర్ఐగా (ఇన్‌చార్జి) కె.వి.రమణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మిని తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్ఐ రమణను వీఆర్వోలు వాకలపూడి శ్రీనివాసరావు, సునీత, కిరణ్, పద్మరాజు, కాశీ విశ్వనాధం, కార్యాలయ సిబ్బంది, పలువురు వీఆర్వోలు అభినందించినవారిలో ఉన్నారు.

# లీగల్ సెల్ ఆధ్వర్యంలో శిశు రక్షణపై అవగాహన




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు పిఠాపురం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో... శిశు రక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలో గర్భిణీలకు రోగులకు శిశు రక్షణ పై అవగాహన కల్పించి వాళ్ళకి ఉన్న అనుమానాలను నివృత్తి చేశారు. లోక్ అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని తెలియజేశారు. అక్రమ రవాణా చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, వారు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. శిశువులకు తల్లిపాలే శ్రేష్టమని, తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు తల్లిపాలు తాగడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో... మండల లీగల్ సర్వీసెస్ సభ్యులు కె. నూకరాజు, ఏ. గీత, వైద్యులు పి. పూజిత, ఎస్. సబీనా, ఎస్. ఫణితేజ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం అభివృద్ధిపై పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

**- పిఠాపురం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక అథారిటీ**
**- పవన్ కళ్యాణ్‌తోనే అభివృద్ధి సాధ్యం**
**- పిఠాపురం జనసేన నాయకులు బి.యన్ రాజు**

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కొరకు పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పడ) ఏర్పాటుపై ప్రత్యేక జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పిఠాపురం జనసేన నాయకులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్.రాజు అన్నారు. ఈసందర్భంగా ఆయనమీడియాతో మాట్లాడుతూ... పిఠాపురం నియోజక వర్గ అభివృద్ధికై... స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శరవేగంగా అడుగులు వేస్తున్నారని, అందులో భాగంగా...రూ.39.76 కోట్ల వ్యయంతో పిఠాపురం సి.హెచ్.సి.ని 30 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడేషన్, నియోజకవర్గంలో రూ.14.48 కోట్ల అంచనా వ్యయంతో 223 సీసీ రోడ్ల నిర్మాణం, మరో రూ.5.44 కోట్లతో సీసీ రోడ్ల పనులు ప్రారంభం, యూ.కొత్తపల్లి, గొల్లప్రోలు మండలాలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం రూ.56 లక్షల అంచనా వ్యయంతో 'కాంప్రహెన్సివ్ ప్రొటెక్టడ్ వెల్ఫేర్ స్కీమ్' కింద మరమ్మతుల పనులు, రూ. 1.34 కోట్లతో దూడల సంత ఆదునీకీకరణ పనులకు టెండర్లు, రూ.20 లక్షల అంచనా వ్యయంతో టీటీడీ మాడ వీధుల అభివృద్ధి, రూ.73 లక్షల అంచనా వ్యయంతో టీటీడీ కళ్యాణమండపంలో భోజనశాల, డైనింగ్ హాల్,



మండపం అభివృద్ధి పనులు, పిఠాపురం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ సోషల్ వెల్ఫేర్ బిల్డింగ్ లోని పెండింగ్ పనులకు రూ. 23 లక్షల నిధులు మంజూరు, బాదం మాధవరావు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఆటస్థలం అభివృద్ధి కోసం రూ.10.50 లక్షల మంజూరు, డిగ్రీ కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10 లక్షల విడుదల, పిఠాపురం సి.హెచ్.సిలో రూ.1.07లక్షలతో ఫ్రీజర్ కొనుగోలు, పిఠాపురం ప్రజల కోరిక మేరకు విశాఖపట్నం వైపు వెళ్లే బస్సులు బైపాస్‌లో ఆపే విధంగా చర్యలు, 450 కుటుంబాలకు ఇబ్బంది లేకుండా సుద్దగడ్డ వాగుపై రూ. 4 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం, వన్నెపూడి గ్రామంలో ఎస్సీ స్మశానవాటికకు రూ. 28 లక్షలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణం, వర్షాకాలంలో వాగు పొంగినప్పుడు ఇబ్బందులు పడుతున్న సూరంపేటకాలనీ వాసుల కోసం రూ.24 లక్షలతో వంతెన నిర్మాణం, గొల్లప్రోలులో రూ.16 లక్షలతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులు ప్రారంభం, రూ.28 లక్షలతో అసంపూర్తిగా మిగిలిపోయిన తాహసీల్దార్ బిల్డింగ్ పనులు పునఃప్రారంభం, జడ్పీ బాలురోన్నత పాఠశాలలో మూడు తరగతి గదుల మరమ్మతులకు రూ. 19 లక్షలు మంజూరు, పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న 33 జిల్లా పరిషత్ పాఠశాల్లో సైన్స్ ల్యాబ్స్ ఏర్పాటు చేయడానికి రూ. 9.90 లక్షల నిధులు మంజూరు, మొగలసూరీడు మంచినీటి చెరువును ఆధునికీకరణ పనులు పూర్తి చేసి చుట్టూ రూ. 3.20 లక్షలతో వాకింగ్ ట్రాక్ నిర్మాణం, రూ. 80 లక్షల నిధులతో రవీంద్రపురం, ఇసుకపల్లి, శౌంతివారిపాకలు, నిదానందొడ్డి గ్రామాల్లో మండల పరిషత్ పాఠశాల భవనాల నిర్మాణం, మూలపేట సాంఘిక సంక్షేమ వసతిగృహంలో రూ. 4.56 లక్షల అభివృద్ధి పనులు, యూ. కొత్తపల్లిలో టీటీడీ ఆధ్వర్యంలో రూ. 2 కోట్లతో కళ్యాణ మండపం నిర్మాణం, కోటి రూపాయల వ్యయంతో పిఠాపురంలో నగర వనాల అభివృద్ధి, చెందుర్తిలో ఉన్న పాఠశాలను హైస్కూలుగా అప్ గ్రేడేషన్, పిఠాపురంలో మరుగునీటి వ్యవస్థను చక్కదిద్దేందుకు ప్రణాళిక... ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలను పవన్ కళ్యాణ్ చేపట్టడం సంతోషించదగ్గ విషయమని, పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ ఉండడం పిఠాపురం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని, నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో... నియోజవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

## సిడిపిఓ తంబ్ వేయకపోవడంతోనే రూ.5 లక్షల బిల్లులు వెనక్కిపోయాయి

**- యుడిసి ఆరోపణ**



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:** సకాలంలో సిడిపిఓ తంబు వేయక పోవడంతో అంగన్వాడికి చెందిన వెజిటేబుల్స్, ఫైర్ వుడ్, బాలామృతం ట్రావెలింగ్ చార్జీలు నిమిత్తం 5 లక్షలు వెనక్కి పోయినట్లు స్థానిక యు డి సి సత్య కుమారి ఆరోపించింది. గత ఏడాది డిసెంబర్ నుండి జూన్ వరకు బకాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ మేరకు సిడిపిఓ ని వివరణ కోరగా అలాంటిదేమీ లేదని తంబ్ వేయడం జరిగిందని తాను ఉన్నతాధికారులు నిర్వహించిన సమావేశంలో ఉండగా యు డి సి ఫోన్ చేసి ఓటీపీ చెప్పమనడంతో చెప్పడం జరిగిందని ఆమె వివరించారు. వెనక్కి వెళ్ళిపోయిన బిల్లులు తెప్పించి పెండింగ్ బిల్లులసమస్య పరిష్కరించడం జరుగుతుందని సిడిపిఓ దేవమణి స్థానిక విలేకర్లకు తెలిపారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ అంగన్వాడీల ధర్నా

**- సిడిపిఓకి వినతి పత్రం**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 2023 నవంబర్ నుండి 2024 జూన్ వరకు పెండింగ్‌లో ఉన్న గ్యాస్, వెజిటేబుల్స్, ఎఫ్ బి షాప్ బిల్లులు తక్షణమే చెల్లించాలంటూ అంగన్వాడీలు స్థానిక ఐసిఐఎస్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. 101 అంగన్వాడి కేంద్రాల్లో 84 మంది వర్కర్లు, 84 మంది హెల్పర్లు, 17 మంది మినీ అంగన్వాడి వర్కర్లు పనిచేస్తున్నామని పెండింగ్ బిల్లు నిమిత్తం అనేక మార్లు సిడిపిఓ దృష్టికి తీసుకెళ్ళిన సమస్య పరిష్కారం కాలేదని దీనివల్ల అంగన్వాడి సెంటర్ల నిర్వహణ కష్టతరంగా మారిందని చాలీ చాలని జీతాలతో కాలం వెల్ల తీస్తున్న మేము పెట్టుబడులు ఎలా పెట్టగలమని ప్రశ్నించారు. అలానే పీఎం ఎస్ బి వై, పీఎం జె జె వై బిల్లులు వేస్తామని బ్యాంక్ స్టేట్మెంట్లు తీసుకురావాలని వేయకపోవడం విచార కరమన్నారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సిడిపిఓ దేవమణికి సి ఏ టి యు ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు,అంగన్వాడీలు అందజేశారు. సిఐటియు నాయకులు రామరాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి,చిన్ని కుమారి,రమణి, సుందరమ్మ ఉన్నారు.

## గ్రామంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జగ్గంపేట సీఐ వైఆర్‌కె.శ్రీనివాస్**




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గ్రామంలోని ప్రజలు సైబర్ నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో గురువారం స్థానిక సచివాలయంలో గ్రామస్తులతో జగ్గంపేట ఎస్సై టీ.రఘునాథరావు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వైర్ కే శ్రీనివాస్ మాట్లాడుతూ రామవరం గ్రామం జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున గ్రామస్తులంతా రోడ్డు దాటే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. ప్రస్తుతం సైబర్ నేరగాలు గ్రామాలలోని ప్రజలకు సెల్ఫోన్ ద్వారా లింకులు పంపించి మీయొక్క ఎకౌంట్లో నగదును దోచుకుంటున్నారని ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా, అపరిచిత వ్యక్తులు పంపించే ఆన్లైన్, వాట్సఅప్ లింకులను క్లిక్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.


అదేవిధంగా డిజిటల్ అరెస్టులో, ఆన్లైన్ వస్తువుల కొనుగోలు, ఆన్లైన్ మోసాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గ్రామస్తులంతా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా నిషేధిత పదార్థాలైన గంజాయి, నాటు సారా, ఇతర మత్తు పదార్థాలను తయారుచేసిన,అమ్మిన,రవాణాచేస్తున్న జగ్గంపేట సీఐ 9440796529, జగ్గంపేట ఎస్సై 9440796569 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై ఎస్.ఎస్.ఎస్.వి.వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో గురువారం దాడులు నిర్వహించి, 600 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేయడం జరిగిందని, ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది - దానే రాజు





ఎటపాక, మేజర్ న్యూస్ : అగ్ని బాధిత కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని టిడిపి నాయకులు దానే రాజు అన్నారు. అల్లూరి సీతా రామ రాజు జిల్లా ఎటపాక మండలం కిష్టవరం గ్రామపంచాయతీ పరిధిలో గల కారంవారిగుంపులో గురువారం కారం రవి అనే వ్యక్తి పూరిల్లు విద్యుత్ ఘాతానికి పూర్తిగా దగ్ధమైంది. ఆ కుటుంబాన్ని స్థానిక టిడిపి నాయకులు దానే రాజు పరామర్శించారు. ఈ సందర్భంగా దానే రాజు మాట్లాడుతూ కారం రవి కుటుంబం నీరు పేద కుటుంబం అని, అగ్ని ప్రమాదానికి ఆ కుటుంబం రోడ్డున పడింది అని, ఆ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని అని, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ కు ఈ విషయాన్ని తెలియజేయడం జరిగిందని,

ఆమె సానుకూలంగా స్పందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎవరైనా దాతలు ఉన్న కారం రవి కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు.


# 19న మహా రుద్రాభిషేక పూర్వక కార్తీక సమారాధన



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కార్తీకమాస సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా ధ్యానమందిరం మరియు శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం సంయుక్తా ఆధ్వర్యంలో ఈనెల 19న పాత గైగోలుపాడులో ఉన్న షిరిడి సాయిబాబా ధ్యాన మందిర ప్రాంగణంలో మహా రుద్రాభిషేక పూర్వక కార్తీక వన సమారాధన నిర్వహిస్తున్నట్లు ఇరువురు సంఘ ప్రతినిధులు ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఉదయం రుద్రాభిషేక వివరాలుతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. సేవాసంఘం అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ 19వ తారీఖున మంగళవారం నాడు సంకటహర చతుర్ధి మరియు పరమేశ్వరుడి ఆరుద్ర నక్షత్రం వంటి పర్వదినంలో మహా రుద్రాభిషేక కార్యక్రమాన్ని మందిర కమిటీ సహకారంతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆరోజు ఉదయం పార్దవలింగానికి రుద్రాభిషేకము మరియు రుద్ర హెూమము నిర్వహిస్తున్నామని, ఉదయం నుండి సాయంత్రం వరకు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయని, సాయంత్రం భక్తులందరికీ ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ మందిర ప్రాంగణంలో జమ్మి చెట్టు, మారేడు చెట్టు, ఉసిరి చెట్టు ,మరియు తులసి చెట్టులన్నీటికి బృందావన పూజ నిర్వహించబడుతుందని తెలిపారు. మధ్యాహ్నం మహిళలందరి చేత అమ్మవారికి సామూహిక కుంకుమ పూజా కార్యక్రమం జరుగుతుందన్నారు. రాజకీయాలతీతంగా బ్రాహ్మణులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.శ్రీ షిరిడి సాయిబాబా ధ్యాన మందిర మందిర వ్యవస్థాపకులు విద్యావేత్త అల్లూరి సత్యనారాయణ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మందిరాన్ని అన్ని సదుపాయాలతో నిర్మించామని చెప్పారు. ప్రతి గురువారం విశేషంగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. పాత గేగోలపాడులో జిల్లా పరిషత్ స్కూల్ సమీపాన ప్రశాంత వాతావరణంలో ధ్యాన మందిరాన్ని ఏర్పాటు చేశామని వీటికి మేక లక్ష్మణమూర్తితో పాటు పలువురు భక్తులు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. కార్తీక మాసం వంటి పర్వదినాలలో రుద్రాభిషేకము మరియు రుద్రహెూమము, సామూహిక కుంకుమ పూజ, బృందావన పూజలు వేద పండితులచే జరిపించడం మా ప్రాంత అందరి అదృష్టంగా భావిస్తున్నామని, వేద పండితులకు పూర్తిగా సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు. ఈ విశేష కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సేవా సంఘ కార్యదర్శి ప్రొద్దుటూరు బాలాజీ విశ్వనాధ శర్మ, కోశాధికారి కప్పగంతుల సాయిరాం శర్మ, గౌరవ అధ్యక్షులు నాగదేవర లక్ష్మీనారాయణ శర్మ, కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ పరుశురామ్, యాతగిరి రఘోత్తమ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఆదివాసీ గౌరవ దినోత్సవం

**- భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ముందస్తు ఉత్సవం**





**చింతూరు, మేజర్ న్యూస్ :** జాతీయ ఆదివాసి గౌరవ దినోత్సవం, బిర్సముండ 150 ముందస్తు జయంతి దినోత్సవం ఘనంగా జరిగింది. చింతూరు డివిజన్, చింతూరు మండలం, పేగ పంచాయితీ, సూరకుంట గ్రామంలో పేగ యూత్ కమిటీ ఆధ్వర్యంలో, గ్రామ పెద్దల నేతృత్వంలో, సోడె శ్రీను అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా, చింతూరు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పిఓ అపూర్వ భారత్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా 150 వ జయంతి, జాతీయ ఆదివాసీ గౌరవ దినోత్సవం ముందస్తు కార్యక్రమాన్ని మారుమూల గ్రామంలో నిర్వహించుకోవడం ఈ కార్యక్రమానికి తనను భాగస్వాములు చేయడం సంతోషం, ఇది ఒక మంచి అనుభూతి., ఇలానే అభివృద్ధి పదంలో నడవడానికి గ్రామాలు, గ్రామాల యువత, పెద్దలు ఐక్యంగా ముందుండి నడిపించాలని, అందుకు అధికారులుగా తమ సహకారం తప్పక ఉంటుందని తెలియజేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున సిఐ తెల్లం దుర్గా ప్రసాద్, యస్ఐ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై పేగ గ్రామ యూత్‌కి వాలీబాల్ కిట్ అందజేశారు. స్టేట్ ఎస్‌టి కమిషన్ మెంబెర్ చిచ్చడి మురళి, ఎంపిపి సవలం అమల, టీడీపీ యస్‌టి సెల్ సెక్రటరీ సోడె మధు, జనసేన మండల అధ్యక్షులు, మడివి రాజు హాజరయ్యారు.ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ సమన్వయకర్త మడివి నెహ్రూ, సీనియర్ నాయకులు సోడి మురళి, ముర్రం వీరభద్రం, ఆత్రం నవీన్, ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, ఆదివాసీ ఉద్యోగ సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు తిమ్మ సాయి, తోడం దేశయ్య, ఎంపీటీసీ ఎడమ అర్జున్, ఏవిఎస్‌పి జిల్లా అధ్యక్షులు కుంజా శ్రీను, పేగ సర్పంచి పాయం చంద్రయ్య, మాజీ సర్పంచి సోడె ధర్మమ్మ, పీసం పొద్దయ్య, లిడ్స్ డైరెక్టర్, యేసు రత్నం, ఆదివాసీ అక్యూపంచర్ డాక్టర్ రవ్వ శాంతి తదితరులు పాల్గొన్నారు.

## దీపం-2 పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 43 గ్యాస్ ఏజెన్సీల ద్వారా 4,02,331 బుకింగ్స్ కాగా...

**- ఇప్పటివరకు 3,59,462 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డెలివరి చేయడం జరిగింది.**
**- మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 2025 మార్చి 31 వ తేది లోపు బుకింగ్ చేసుకొనే అవకాశం ఉంది.**
**- గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన 48 గంటలలో సొమ్ము బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది.**
**- ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డు ఈకెవైసి నమోదు చేసుకోవాలి**
**- జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ వాగ్దానాలలో ప్రతిష్టాత్మకముగా అమలుపరిచిన ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పొందు దీపం-2 పథకం ద్వారా తూర్పుగోదావరి జిల్లాలో గల 43 గ్యాస్ ఏజెన్సీల ద్వారా ఇప్పటివరుకు గ్యాస్ సిలిండరు పొందుటకు 4,02,331 బుకింగ్స్ కాగా వాటిలో 3,59,462 మందికి గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు డెలివరి చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి ఉచిత సిలిండరు పొందుటకు 2025 మార్చి 31 వ తేది లోపు బుకింగ్ చేసుకుని గ్యాస్ సిలందరు డెలివరి పొందుటకు సమయం ఉన్నదన్నారు. లబ్ధిదారులు ఎవ్వరూ కూడా ఏవిధమైన ఆందోళనకు గురి కానవసరం లేదని, లబ్ధిదారులు అందరూ ఆధార్ నెంబరుతో అనుసంధానమైన గ్యాస్ కనెక్షన్ కార్డుకు వారి యొక్క ఈకెవైసి నమోదు మరియు బ్యాంకు అక్కౌంట్ లింకు చేసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండర్ డెలివరి పొందిన తదుపరి లబ్ధిదారుకు 48 గంటల తర్వాత పనిదినాలలో ప్రభుత్వం నుండి సొమ్ము బ్యాంకు ఖాతాకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ వంట గ్యాస్ సిలిండర్లు పూర్తిగా గృహవినియోగాలు కోసం మాత్రమే వినియోగించాలని జాయింట్ కలెక్టరు. చిన్న రాముడు తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డుదారులు అందరూ దీపం 2 పథకమునకు అర్హులన్నారు. ఈకెవైసి చేయించని వినియోగదారులు ఎవరైనా ఉంటే తమ దగ్గరకు వచ్చు గ్యాస్ డెలివరీ బాయ్ దగ్గర ఉండే మొబైల్ ద్వారా ఈకెవైసి చేయించుకోవచ్చునన్నారు. ఎల్‌పిజి కనెక్షన్ కు తప్పనిసరిగా ఈకెవైసి ఉండాలని తెలిపారు. ఈ పథకం అమలులో ఎప్పటికప్పుడు జిల్లా పౌరసరఫరాల సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అధికారులుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలు కొరకు సందేహాలు నివృత్తి కొరకు టోల్ ఫ్రీ నెంబర్ : 1967కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చునని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు ఆ ప్రకటనలో తెలిపారు.

## బ్రెయిన్ డెడ్‌తో ఉపాధ్యాయుడు మృతి



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని రాజ వొమ్మంగి ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న కొచ్చ అర్జున్(58) బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అర్జున్ సోమ వారంపాఠశాలలో విధులు నిర్వహిస్తుండగా ఒక్కసారిగా కుప్ప కూలి పోవడంతో తోటిపాధ్యాయులు స్థానికి పి హెచ్ సికి తరలించారు. అతని పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఏలేశ్వరం అక్కడ నుండి రాజమహేంద్రవరం ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు.

గురువారం ఉదయం వైద్యం పొందుతూ మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అర్జున్ గుండె పోటుతో పాటు బ్రెయిన్ డెడ్‌తో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారన్నారు. అర్జున్‌కి భార్య, కుమార్తె,కుమారుడు ప్రదీప్ కలరు.

## సర్వే సమస్యను పరిష్కరించేందుకే గ్రామసభ

**- తాసిల్దార్ కె.వి.సత్యనారాయణ**



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** రీ సర్వేలో భూములకు సంబంధించి ఏర్పడిన సమస్యలు పరిష్కరించేందుకే ప్రభుత్వం రీ సర్వే పట్టణ, పల్లె ప్రాంతాల రైతుల భూములలో గ్రామసభలు నిర్వహిస్తుందని గొల్లప్రోలు తాసిల్దార్ కె.వి.సత్యనారాయణ తెలియపరిచారు. గురువారం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో రీసర్వే గ్రామసభ నిర్వహించారు.

ఈ సభలో గొల్లప్రోలు తాసిల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల భూములు ఎక్కువ తక్కువ వ్యత్యాసం, తేడా వచ్చిన ఇతర సమస్యలు ఏర్పడిన రైతులు దరఖాస్తు పెట్టుకుంటే భూమి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వై.కేదారేశ్వరరావు, ఆర్ఎస్ డిటి మస్తానీ, ఆర్ఐ డి.బాలకృష్ణ, పలువురు వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం




ఎటపాక,మేజర్న్యూస్ : గురువారం జాతీయ కాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలో గల నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. జాతీయ క్యాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రత్యూష్ మాట్లాడుతూ పాన్లు, గుట్కాలు, పొగ తాగటం, కొన్ని రకాల రసాయనాలు వాడటం, ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వస్తుందని, కావున ప్రజలు అవగాహనా కలిగి ఉండి మొదటిదశలో గుర్తిస్తే క్యాన్సర్ను అరికట్టవచ్చు అని, త్వరలో ఇంటింటికి తిరిగి క్యాన్సర్ పరీక్షలు చేస్తారని ఆయన తెలియచేసారు. ఈ ర్యాలీలో హెల్త్ సూపర్వైజర్ అరుంధతి, జి.సీతమ్మ, మెడికల్ సిబ్బంది మరియు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అన్నదాన భవన నిర్మాణానికి రెండు లక్షల విరాళం



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం గన్నవరంకు చెందిన గూడపాటి రాంబాబు, నవ్య దంపతులు; గూడపాటి త్రివేది, దుర్గ రాణి దంపతులు రెండు లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆత్రేయపురం గ్రామాన్ని దత్తత తీసుకున్న అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్

**– ఫౌండేషన్ ఛైర్మన్, ఎన్నారై డాక్టర్ భూపతిరాజు వెల్లడి**

**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** ఆత్రేయపురం గ్రామాన్ని అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ దత్తత తీసుకుంది అని చైర్మన్ భూపతి రాజు పెండేటి అన్నారు. ఇదే గ్రామానికి చెంది అమెరికాలో ఉంటున్న ప్రవాస ఆంధ్రుడు డాక్టర్ వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ వేగేశ్న రామకృష్ణంరాజు సూచన మేరకు వైద్య ఆరోగ్య రంగాలలో అభివృద్ధి చేయటానికి గురువారం దత్తత తీసుకున్నట్లు తెలిపారు.

ఈ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిత్తూరుకు చెందిన భూపతి రాజు పెండేటి అమెరికాలో ఆర్థికంగా ఉన్నత స్థానానికి చేరుకుని తన వంతు ఇక్కడి ప్రజలకు వైద్యం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మంచినీరు తదితరాలు మెరుగుపరిచేందుకు సాయం అందించాలని మంచి ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని గ్లోబల్ ఫౌండేషన్ సేవలు అందిస్తున్నారు. ప్రధానంగా దత్తత చేసుకున్న గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వపరంగా అందించడానికి వీలు కాని వ్యాధులకు ఖర్చులు భరించడం ఇక్కడి పేద ప్రజలకు అందించడం వంటి ప్రధాన లక్ష్యాలతో పనిచేస్తుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో సంస్థ రాష్ట్ర స్థాయి కన్వీనర్ నడింపల్లి వెంకటరామరాజు మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు హెచ్చుగా ఉన్న ఆత్రేయపురం గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు అలాగే ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి గోడిలంక గ్రామానికి చెందిన లక్ష్మీపతిరాజు, కొమరగిరి పట్నంకు చెందిన గోపిరాజు వివరించారు.





ఈ ఫౌండేషన్ ఆత్రేయపురం కన్వీనర్గా గాదిరాజు ప్రసాదరాజును ఫౌండేషన్ సభ్యులు ప్రతిపాదించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వేగేశ్న చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉద్దరాజు విజయలక్ష్మి, మహర్షి విద్యానికేతన్ చైర్మన్ నడింపల్లి రామరాజు, చేకూరి రమేష్ రాజు, అడ్డాడ సాంబ మూర్తిరాజు, వేగేశ్న శ్రీనివాసరాజు, సాగి చక్రవర్తి రాజు, దండు బాబు, చంపాటి ధర్మరాజు, పేరిచర్ల రాజం రాజు, వేగేశ్న శ్రీనివాసరాజు, లిల్లీ, చిలువూరి చిన వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి త్రాగునీరు అందించడమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం

**– సర్పంచ్ నాగిరెడ్డి సతీష్రావు**



**రామచంద్రపురం,మేజర్న్యూస్ :** ప్రతీ ఒక్కరికీ త్రాగు నీరు అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా హసన్ బాద గ్రామంలో క్రొత్తగా త్రాగునీరు పైప్ లైన్ వేయుటకు సర్పంచ్ నాగిరెడ్డి సతీష్రావు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. సుమారు అరవై వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్తో పాటు సుమారు నాల్గు కిలోమీటర్ల పొడవు పైప్ లైన్ పనులు జరుగుతాయని సర్పంచ్ తెలియజేసారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక ఎస్సీపేట నుండి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ పేట పెద్దలు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దాపురంలో బిజెపి పార్టీ కార్యాలయం ప్రారంభం

**– గొరకపూడి**



**పెద్దాపురంరూరల్,మేజర్న్యూస్:** శుక్రవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా పెద్దాపురంలో బిజెపి కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందని బిజెపి నాయకులు గొరకపూడి చిన్నయ్య దొర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభిస్తారని, కావున ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

## డిడిఆర్సీ కేంద్రం నిర్వహణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి

**– ఆర్డీవో కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బుద్ధి మద్యం, మానసిక పరిపక్వం లేని పిల్లలకు మాసినక దృఢత్వం కల్పించడంలో దివ్యాంగుల పునరావాస కేంద్రాల బాధ్యత ఎంతో కీలకం అని రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం లాలా చెరువు దగ్గర ఉన్న జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాన్ని ఆర్డీవో అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం మరియు సాధికారత కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ మద్దతు తో జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలని ఏర్పాటు చేస్తూ, వాటిని నిర్వహించేందుకు ఏజెన్సీ లని గుర్తించడం జరుగుతోందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ అధ్వర్యంలో లాలా చెరువు దగ్గర ఏర్పాటు చేసిన కేంద్రంలో 8 మంది పిల్లలు సంరక్షణ పొందుతున్నట్లు తెలిపారు. ఆర్డీవో తనిఖీ సందర్భంలో పిల్లల తల్లితండ్రుల నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. తమ పిల్లల్ని ఈ కేంద్రంలో చేరిన తరువాత ఎంతో మార్పు వచ్చిందని, స్పీచింగ్ థెరఫి ద్వారా పదాల కూర్పు చెయ్యగలుగుతున్నట్లు తెలియచేశారు. ఆర్డీవో వెంట జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, లింగమార్పిడి & సీనియర్ సిటిజన్స్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ యు.రాజు, కేంద్ర నిర్వాహకులు ఎస్.పెద్దిరెడ్డి తదితరులు ఉన్నారు.

## లయన్స్ చే "పీస్ విత్అవుట్ లిమిట్స్" డ్రాయింగ్ పోటీలు



రాజమండ్రి, మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ "పీస్ విత్అవుట్ లిమిట్స్ "అనే అంశంపై శ్రీ సత్యసాయి గురుకుల పాఠశాల నందు డ్రాయింగ్ మాస్టర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశమునకు క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్.శ్రీరామగుప్తా అధ్యక్షత వహించారు. కార్యదర్శి కుమారస్వామి స్వాగతం పలికారు. ముఖ్యఅతిథిగా రీజనల్ చైర్ పర్సన్ ముదునూరి వాణిశ్రీ, డిసి డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ గాదిరాజు సత్యనారాయణరాజు, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వెంకటేశ్వరరావు, గురుకులం ప్రిన్సిపాల్ గురయ్యా, గురుకులం కరస్పాండెంట్ శ్యాంసుందర్, డైరెక్టర్ రెడ్డి, జోన్ చైర్ పర్సన్ తుమ్మిడి అరుణ్ కుమార్, డిస్ట్రిక్ చైర్పర్సన్ బుచ్చిరాజు, మాధవరావు, ట్రెజరర్ రాఘవరావు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మీ వసంత కుమారి వ్యవహరించారు. ఈ డ్రాయింగ్ కాంపిటీషన్ నందు 190 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ మరియు డాలర్ ఇవ్వడం జరిగింది.మొదటి బహుమతి ధనవీర్, రెండవ బహుమతి శ్రీవస్త శ్రావణి, మూడవ బహుమతి శ్రవణ్ తోపాటు 20 మందికి కన్సోలేషన్ బహుమతులు అందచేసారు. ముఖ్యఅతిధి రీజనల్ చైర్పర్సన్ ముదునూరి వాణిశ్రీ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మక పెరగడానికి ఈ డ్రాయింగ్ కాంపిటీషన్ బాగా ఉపయోగపడుతుందన్నారు. కాంపిటీషన్లో ఫస్ట్ ప్రైజ్ వచ్చిన విజేతను లయన్స్ డిస్ట్రిక్ట్ స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ లయన్స్ జిల్లా స్థాయి పోటీలకు 64 క్లబ్బులలో విజేతల తాలుకు డ్రాయింగ్స్ వచ్చిన వాటిలో బెస్ట్ డ్రాయింగ్స్కు క్యాష్ ప్రైజెస్ అందచేయడం జరుగుతుందన్నారు. వాటిలో ఫస్ట్ ప్రైజ్కు రూ.6 వేలు, సెకండ్ ప్రైజ్కు రూ.4 వేలు, థర్డ్ ప్రైజ్ కు రూ.2 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ పోటీల నిర్వహణకు క్లబ్ అధ్యక్షులు మద్దుల వి.ఎస్.శ్రీరామగుప్తా తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ అభినందనీయమని కొనియాడారు. లయన్స్ జిల్లా స్థాయిలో ఎంపికైన డ్రాయింగ్ ను లయన్స్ మల్టిపుల్ స్థాయిలో జరిగే పోటీలకు వచ్చిన సుమారు 300 లో ఉత్తమ డ్రాయింగ్ని ఎంపిక చేసి అంతర్జాతీయ లయన్స్ స్థాయిలో జరిగే డ్రాయింగ్ పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.

## పీసీపీఎన్ డిటి యాక్ట్పై వైద్యులు, వైద్య సిబ్బందితో అవగాహన

**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కె.వెంకటేధ్వరరావు**



**రాజమహేంద్రవరం, మేజర్న్యూస్ :** స్కానింగ్ సెంటర్ లలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయటం చట్ట రీత్యా నేరం అని అలా ఎవరైనా చేస్తే శిక్షార్హులని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేధ్వరరావు అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము బొమ్మూరు నందు రూరల్ పిహెచ్ సి , యుపిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ లకు పిసిపిఎన్ డిటి యాక్ట్పై అవగాహన కార్యక్రమం డిఎంహెచ్ ఓ.డా. కె. వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ డా. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్కానింగ్ సెంటర్ లలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయటం చట్ట రీత్యా నేరం అని అలా ఎవరైనా చేస్తే శిక్షర్హులన్నారు. పుట్టినప్పుడు తక్కువ లింగ నిష్పత్తి ఉన్న గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు అయిన దోసకాయలపల్లి, మార్కొండపాడు, పాలచర్ల, దేవరపల్లి, తాళ్ళపూడి పీహెచ్ సిలు, యూపీహెచ్ సిలు రాజమండ్రి వి ఎల్.పురం, వాంబే కాలనీ, కంబాలపేట, మెరకవీధి, ఆనందనగర్, ఇన్నిస్పేట, శంభు నగర్,అద్దేపల్లి కాలనీ, నిడదవోలు నెహ్రూ నగర్, కొవ్వూరు ఎన్ జి ఓ హోమ్ సొసైటి, యూపీహెచ్ సి ల వైద్యాధికారులను వివరణను అడిగి తెలుసుకొని వ్రాత పూర్వకంగా తీసుకోవడం జరిగిందన్నారు. 1.గ్రామీణ మరియు అర్బన్లో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ సెంటర్ లను తరచుగా తనిఖీ చేయాలని మరియు అనుమానిత స్కానింగ్ సెంటర్ లను డెకొయ్ ఆపరేషన్ చేయాలని సూచించారు. పీహెచ్సిలలో సాదారణ డెలివరీలు పెంచాలని ప్రతి హై రిస్క్ గర్భిణి స్త్రీ లను సామాజిక ఆసుపత్రులకు గవర్నమెంట్ హాస్పిటల్ లకు రిఫర్ చేయాలని తెలిపారు.. ఐసిడిఎస్ స్వయం సహాయక సంఘాల గ్రూపులతో ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని వెయ్యి మంది మగ శిశువులకు 970 ఆడ శిశువులు ఉండేలా నిష్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో ఎన్.. సత్య కుమార్, మెడికల్ ఆఫీసర్స్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, జెసిలను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎఫ్వో రాజేష్





**కాకినాడ,మేజర్న్యూస్ :** 2022లో గ్రూప్-1కు ఎంపికైన శ్రీకాకుళం చెందిన పి.వెంకటసాయి రాజేష్ శిక్షణ పూర్తి చేసుకోవడంతో తొలి సారిగా ఆయనను రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా అగ్నిమాపకశాఖ అధికారిగా ఉత్తర్వులు జారీచేయడంతో గురు వారం కాకినాడ అగ్నిమాపక శాఖ కార్యాలయంలో డీఎఫ్ఓగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డీఎఫ్ఓ పి.వెంకట సాయి రాజేష్ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఘనంగా భౌతిక శాస్త్రవేత్త సి.వి.రామన్ జయంతి వేడుకలు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తి నగర్లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో నోబెల్ గ్రహీత చంద్రశేఖర వేంకటరామన్ జయంతి వేడుకలను నిర్వహించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ 1888 నవంబరు 7వ తేదిన తిరుచిరాపల్లిలో సర్. సి.వి.రామన్ జన్మించారు. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ను ప్రతిపాదించి నిరూపణ చేసినందుకు, ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్డే జరుపుకుంటాము. ప్రొఫెసర్ సి.వి.రామన్ తన ఆవిష్కరణకు 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందారు అని ఆయన తెలిపారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ ప్రఖ్యాత భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్. సి.వి రామన్ సిద్ధాంతీకరించిన రామన్ ప్రభావం ఆయనకు వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి అందేలా చేసింది. అంతేకాకుండా 1954లో 'భారత రత్న' బిరుదును అందుకున్నారు. కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకులు మరియు ఎన్. ఎస్.ఎస్ బృందం సంయుక్తంగా నిర్వహించినందుకు ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగశ్రీకాంత్, భౌతికశాస్త్ర ప్రధాన అధ్యాపకులు జి.సూర్య నారాయణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, కె.నవ్య మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అగర్బత్తి యూనిట్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**– వ్యర్థ పూలతో మహిళలు అగవర్తులు తయారు చేయడం స్ఫూర్తిదాయకం**

**– కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాల ద్వారా వారు తీసుకున్న రుణాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కడియం ప్రాంతంలో వ్యర్థపూల పదార్థాలతో అగర్బత్తుల తయారీ యూనిట్లో శిక్షణ పొందిన మహిళలతో కలెక్టర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నారని స్వయం ఉపాధి కార్యక్రమాలు చెప్పడం ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దౌహదం చేస్తాయన్నారు. అక్టోబరు 20 వ తేదీన పర్యావరణ పరిరక్షణ, వ్యర్థ పూల నుంచి ఆదాయ వనరుగా తుని లో ఏర్పాటు చేసిన అగరుబత్తులు తయారీ యూనిట్ ను సందర్శించడం జరిగిందని, అంతటితో ఆగకుండా యూనిట్ స్థాపన కోసం ట్రైల్ రన్ నిర్వహించి ఎందరికో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నట్లు స్వయం సహాయక సంఘాల మహిళలని కలెక్టర్ అభినందించారు. మొత్తం 52 మంది శిక్షణ పొందగా, వారిలో తొలి యూనిట్ స్థాపన కోసం 12 మంది ముందుకు రావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా అగరపుత్రుడు తయారు చేసే ప్రక్రియను కలెక్టర్ కు వివరించారు. కెనరా బ్యాంక్ వారి సహకారంతో తొలుత 12 మందితో తొలి యూనిట్ స్థాపన దిశగా మహిళలు అడుగులు వేయడం జరుగుతోందన్నారు. యూనిట్ సందర్భంగా కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి ఎన్విబిఎస్ మూర్తి, జిల్లా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ అధికారి కే శ్రీనివాసరావు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఉన్నారు.

## మండలంలో ఎన్నికల నియమావళి పాటించాలి

**– ఎంపీడీవో యాదగిరేశ్వరరావు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువలన మండలంలో ఎన్నికల నియమావళి పాటించాలని ఎంపీడీవో యాదగిరేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఎక్కడ సమావేశం నిర్వహించకుండా చూడాలని కటౌట్లు తొలగించాలని, నాయకుల ఫోటోలు మూసి వేయాలని ఆదేశించారు.

## క్యాన్సర్ హాస్పటల్ని సందర్శించిన విద్యార్థులు

కైకలూరు, మేజర్ న్యూస్, స్థానిక వై.వి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని భౌతిక రసాయన శాస్త్ర, మరియు కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో సుమారు ప్రథమ సంవత్సరానికి చెందిన 20 మంది విద్యార్థులు ఏలూరులోని గుడ్ సమ రి ట న్ క్యాన్సర్ హాస్పటలను ఫీల్డ్ ట్రాప్ విభాగం సందర్శించారు. ఈ ట్రిప్కి హాస్పటల్ సి.ఈ.ఓ.ఫాదర్ అజో అనుమతిని మంజూరు చేశారు. విద్యార్థులకురెడీటకుషన్ థెరపీ సంబంధించి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు నల్లూరి శ్రీనివాసరావు భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి పాల్ దివాకర్, ప్రొఫెసర్ భౌతిక శాస్త్రం,టి. విజయ కృష్ణ, లెక్చరర్స్ కంప్యూటర్ సైన్స్ పాల్గొన్నారు.

## శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరం జువ్వలపాలెం రోడ్డులోని శ్రీ దంతులూరి జగన్నాథరాజు కోపల్లె వారి సత్రం అనుబంధ సంస్థ అయిన శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేటి నుండి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాల కార్యక్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. తొలుత మంగళ వాయిద్యాలతో, పూర్ణకుంభంతో వేదపండితుల మంత్రోచ్చారణాల మధ్య జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆలయ కార్య నిర్వహణ అధికారి అంతరాలయానికి తోడ్కొని వెళ్ళగా, ఆలయ ప్రధాన అర్చకులు జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యవారి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ ఆశీర్వచన మండపం నందు వేద పండితులు ఆశీర్వచనాలు పలకగా, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.సత్యనారాయణ రాజు పట్టు వస్త్రాలను జిల్లా కలెక్టర్ కు బహుకరించారు. జువ్వలపాలెం రోడ్ లోని శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు పవిత్రోత్సవాల పేరిట వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సత్రం వంశ పారంపర్య ధర్మకర్త అండ్ చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మంతెన రామ్ కుమార్ రాజు, శ్రీమాన్ ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద చార్యులు, ఆలయ ఈవో ఎం సత్యనారాయణ రాజు,ప్రధాన అర్చకులు వాడపల్లి ఆదినారాయణ చార్యులు,శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకవాడ రంగసాయి,కంతేటి వెంకటరాజు,ఆలయ సేవకులు,తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డల ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి

ఏలూరు,మేజర్న్యూస్:రాష్ట్రన్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గురువారం గర్భస్థ శిశు దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాలను సందర్శించారు వైద్యశాలలో అప్పుడే పుట్టిన శిశువులకు అందుతున్న వైద్య సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రత వారికి అందిస్తున్న ఆహార విషయాల పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న మహిళలతో మాట్లాడుతూ పసిబిడ్డల ఆరోగ్య విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని,ఏ చిన్న సమస్య ఉన్న వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలని, ఎటువంటి అశ్రద్ధ చేయరాదని సూచించారు. బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా బిడ్డల ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఇన్ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, చిన్న పిల్లల వైద్యుల నిపుణులు డాక్టర్ దీపక్, ఎస్జీవో ఎం.అజయ్ బాబు,ఎం.రామారావు తదితరులు పాల్గొన్నారు.